షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 5 నవంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-



## మార్చిలోగా పూర్తి బకాయిలు చెల్లిస్తాం

- సర్పంచుల బకాయిలు చెల్లించేందుకు తమ ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తుంది
- పొలిటికల్ పార్టీల ట్రాప్‌లో పడకండి
- అమరవీరుల స్తూపం వద్దకు వస్తారా?
- గంగాపురం, బండికి పొన్నం సవాల్
- మాజీ సర్పంచ్‌ల బకాయిలపై ప్రకటన చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్
- సర్పంచ్‌లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

హైదరాబాద్

తెలంగాణలోని ప్రతిపక్ష బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నిప్పులు చెరిగారు. సోమవారం గాంధీభవన్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. రాష్ట్రం నుంచి - మిగతా3లో

## పాదయాత్రకు సిద్ధమైన

# సీఎం రేవంత్

- ఈ నెల 8న ముఖ్యమంత్రి పాదయాత్రకు శ్రీకారం
- మూసీ పునరుజ్జీవం యాత్రతో మూసీ పరివాహక ప్రజల వద్దకు వెళ్లనున్నారు
- అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలతో వరుసగా జిల్లా పర్యటనలు చేయనున్నారు సీఎం రేవంత్
- యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి ముఖ్యమంత్రి పర్యటన షురూ కానుంది



హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో పాదయాత్ర చేసేందుకు సీఎం సిద్ధమయ్యారు. ఈ నెల 8న ముఖ్యమంత్రి పాదయాత్రకు శ్రీకారం చుట్టనున్నారు. మూసీ పునరు జ్జీవం యాత్రతో మూసీ పరివాహక ప్రజల వద్దకు వెళ్లనున్నారు. తన జన్మదినం నవంబర్ 8 నుంచి క్షేత్ర స్థాయి పర్యటనలకు సీఎం శ్రీకారం చుట్టారు. అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలతో వరుసగా జిల్లా పర్యటనలు చేయనున్నారు సీఎం రేవంత్. యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి ముఖ్యమంత్రి పర్యటన షురూ కానుంది. ఈ నెల 8న కుటుంబ సమేతంగా యాదాద్రికి వెళ్లనున్నారు. యాదాద్రి - మిగతా3లో



## జార్ఖండ్‌లో బీజేపీదే అధికారం

- ఈ ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తుంది
- రాష్ట్రంలో తనకు ఇది రెండవ ర్యాలీయే అయినప్పటికీ గెలుపుపై ఇప్పటికే నమ్మకం కుదిరింది
- ఇక కేంద్రంలో బీజేపీ తొలిసారి ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పుడు గిరిజన సమాజం కోసం ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది
- గిరిజన అక్కచెల్లెళ్లు, అన్నదమ్ముళ్ల ఆత్మ గౌరవమే బీజేపీకి అత్యంత ముఖ్యమైనది
- జార్ఖండ్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు



## 14 అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికల తేదీల్లో మార్పు

- మొత్తం మూడు రాష్ట్రాల్లోని పలు అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికలను వారం రోజులపాటూ వాయిదా
- సాంస్కృతిక, మతపరమైన కార్యక్రమాల కారణంగా ఓటింగ్ శాతం తగ్గే అవకాశం
- నవంబర్ 13న జరగాల్సిన ఉప ఎన్నికల పోలింగ్‌ను నవంబర్ 20కి వాయిదా వేస్తున్నట్లు వెల్లడి
- ఉప ఎన్నికలపై ఈసీ కీలక నిర్ణయం

2



## తెలంగాణలో బీఆర్ఎస్ పని అయిపోయింది

- దక్షిణాదికి అన్యాయమంటూ దుష్ప్రచారం
- రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బండి సంజయ్ తీవ్ర విమర్శలు
- సీఎం ఇచ్చిన హామీలకే విలువ లేకుండా పోయిందని విమర్శ
- ప్రజల పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడినట్లయిందన్న సంజయ్

హైదరాబాద్

ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలకే విలువ లేకుండా పోయిందని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ విమర్శించారు. అమెరికాకు చెందిన ఓవర్సీస్ ఫ్రెండ్స్ ఆఫ్ బీజేపీ ఎన్నారై నేతలతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. తెలంగాణలో ప్రజల పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడినట్లుగా తయారయిందన్నారు. చాలా తక్కువ కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. దక్షిణాదికి అన్యాయం అంటూ కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తోందని ధ్వజమెత్తారు. హామీల అమలులో మీడియా ప్రచారం తప్ప ప్రజలకు చేసిందైతే ఏమీ లేదన్నారు. తెలంగాణలో మాజీ సర్పంచ్‌ల అరెస్ట్ - మిగతా3లో

## ఇందిరమ్మ ఇళ్ల కోసం

# ప్రత్యేక యాప్

- ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన
- పేదవారు, బహు పేదవారి కేటగిరీ కింద తొలుత ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్న మంత్రి
- త్వరలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలవుతుందని వెల్లడి
- రెండో విడతలో రేషన్ కార్డు ఉంటేనే ఇళ్లు ఇస్తామని స్పష్టీకరణ



ఖమ్మం

ఇందిరమ్మ ఇళ్ల కోసం ప్రత్యేక యాప్‌ను రూపొందించామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం దానావాయిగూడెంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ... పార్టీలకు, కులాలకు అతీతంగా గ్రామ సభలు పెట్టి అర్హులైన పేదలకు ఇళ్లు నిర్మించే కార్యక్రమం చేపట్టామని అన్నారు. మరో రెండు రోజుల్లో ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ మొదలవుతుందని చెప్పారు. ఈయాప్ ద్వారా ఇళ్ల నిర్మాణం పరిశీలన - మిగతా3లో



## బాణాసంచా నిషేధాన్ని ఎందుకు అమలు చేయలేదు?

- ఢిల్లీ సర్కారును ప్రశ్నించిన 'సుప్రీం'
- దీపావళి నుంచి ఢిల్లీ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరిగింది
- దాంతో జనం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు
- నిషేధం ఉంటే పటాకులు ఎలా పేల్చారు?
- వీలైనంత త్వరగా సమాధానం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశం

## ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం

- బస్సు లోయలో పడడంతో 36 మంది దుర్మరణం
- సోమవారం ఉదయం మార్చులా వద్ద యాక్సిడెంట్
- ప్రమాద సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులు
- రెస్క్యూ ఆపరేషన్ చేపట్టిన ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది



## తెలంగాణలో టెట్ నోటిఫికేషన్ విడుదల

- నోటిఫికేషన్‌ను విడుదల చేసిన పాఠశాల విద్యాశాఖ
- ఈ నెల 5 నుంచి 20వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే వెసులుబాటు
- వచ్చే ఏడాది జనవరి 1 నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో పరీక్ష

హైదరాబాద్

తెలంగాణ టెట్ నోటిఫికేషన్ విడుదలైంది. పాఠశాల విద్యా శాఖ ఈ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ నెల 5 నుంచి 20వ తేదీ వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. వచ్చే ఏడాది జనవరి 1 నుంచి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహించనున్నారు. ఏటా రెండుసార్లు టెట్ నిర్వహిస్తామని ప్రభుత్వం గతంలో తెలిపింది. అందులో - మిగతా3లో

## అడ్డ గూడూరు మాజీ సర్పంచ్ బాలెంల
# త్రివేణి దుర్గయ్య ను గృహ నిర్బంధం చేసిన పోలీసులు

**అక్రమ అరెస్ట్ తో సర్పంచ్ ల పోరాటం ఆపలేరని అడ్డ గూడూరు సర్పంచ్ త్రివేణి దుర్గయ్య**



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు ప్రతినిధి నవంబరు 04:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డ గూడూరు మండల స్థానిక తాజా మాజీ సర్పంచ్ బాలెంల త్రివేణి దుర్గయ్య సోమవారం హైదరాబాద్ లో రాష్ట్ర మాజీ సర్పంచ్ ల ఫోరం పిలుపు మేరకు సత్వరమే పెండింగులో ఉన్న బిల్లులు ఇవ్వాలని తలపెట్టిన మహా ధర్నా కు బయలుదేరుతున్న సమయం లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోలీసుల సహాయం తో మాజీ సర్పంచ్ త్రివేణి దుర్గయ్య ను తన గృహంలో అరెస్ట్ చేశారు దీని పై మాజీ సర్పంచ్ త్రివేణి దుర్గయ్య మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ప్రభుత్వం డబ్బులు ఇవ్వకుండా ఏ పని చేసినా అప్పులు తెచ్చి విధి దీపాలు నీటి మోటార్స్ కాలిపోయిన కొత్తవి ట్రాక్టర్ డీజిల్ పల్లె ప్రకృతి వనాలు రైతు వేదికలు వైకుంఠ దామాలు, డంపింగ్ యార్డ్ లు, సిమెంట్ రోడ్ లు, శానిటేషన్ పనులు, ఒక్కటి కాదు తెలంగాణ ప్రభుత్వానికి మచ్చ లేకుండా అప్పులు తెచ్చి అన్ని పనులు చేయిస్తే ఇప్పటి వరకు పెండింగ్ బిల్లులు ఇవ్వడం లేదు కాగా అప్పులు తెచ్చిన సర్పంచ్ లు వడ్డీ లు కట్టలేక ఆత్మ హత్య లు చేసుకుంటున్నారని అన్నారు. అయినా ఈ ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదు పెండింగ్ బిల్లులు ఇవ్వకుండా రావాల్సిన డబ్బుల కోసం రాజ్యాంగ బద్దంగా సమ్మె చేస్తుంటే ఈ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ వ్యవస్థ ను వాడుకొని అక్రమ అరెస్ట్ లు చేస్తుంది ఇప్పటికైనా ఈ ప్రభుత్వం సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు అనా పైసా తో సహా చెల్లించి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలన్నారు, డబ్బులు చెల్లించకుంటే సర్పంచ్ ల సత్తా ఏంటో చూపిస్తామని అడ్డ గూడూరు తాజా మాజీ సర్పంచ్ బాలెంల త్రివేణి దుర్గయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు

## కాంగ్రెస్ ప్రభుత్వం
# బీసీ కుల గణన చేపట్టడం హర్షణీయం

**మల్లాపూర్ మండల బిసి సెల్ అధ్యక్షులు వరద సురేష్**



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి నవంబరు 04:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో చెప్పిన ప్రకారం బీసీ కుల గణన ను తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టడం హర్షణీయమని బీసీ సెల్ మండల అధ్యక్షుడు వరద సురేష్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత బీసీలకు పెద్దపీట వేశారని అందులో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో టీ పిసిసి అధ్యక్షులుగా మహేష్ కుమార్ గౌడ్ ను నియమించినట్లు తెలిపారు. అనంతరం బీసీ కుల గణన చేపట్టడం ద్వారా బీసీలకు విద్యా ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లతో పాటు స్థానిక సంస్థల ఎలక్షన్ లలో చట్ట సభల్లో బీసీల సంఖ్యను పెంచడం ద్వారా బీసీల ఆర్థిక అసమానతల విషయంలో న్యాయం జరుగుతుందని తెలిపారు. గత బిఆర్ఎస్ నియంత పాలనలో అత్యధికంగా బీసీలను అణగదొక్కుతూ ఎన్నో అవమానాలకు గురి చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పట్ల దూర దృష్టితో ఆలోచించి బీసీలకు న్యాయం చేసే విధంగా ఈ కుల గణన ను చేపట్టడం అభినందనీయం అని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు కొండ్లె రాజం మాజీ ఎంపీపీ నల్ల రాజన్న కాంగ్రెస్ నాయకులు కోటగిరి ఆనంద్ నైనేని రాజేందర్ పల్లె రాజాం హరి పెల్లి నరేష్ చాకలి రాజ్యం సిరిపురం రవీందర్ కనక మోహన్ మాదరి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో వరి ధాన్యం కొనుగోలు ప్రారంభం



**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి నవంబరు 04 :** జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జమ్మికుంట లోని పాత వ్యవసాయ మార్కెట్ లో కొనుగోలు కేంద్రాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పొనగంటి సంపత్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తీసుకువచ్చే వడ్లని ఆరబెట్టుకుని తీసుకురావాలని తేమ శాతం 17% లోపు ఉన్నట్లయితే నే కొనుగోలు చేయడం జరుగుతుందని గ్రేడ్ ఏ రకం క్వింటాల్ 2320 రూపాయలు, సాధారణ రకం 2300 రూపాయల చొప్పున కొనుగోలు చేస్తామని తెలిపారు. రైతులు పట్టా పాస్ పుస్తకం బ్యాంక్ పాస్ పుస్తకం ఆధార్ కార్డు జిరాక్సు లు అందించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ మామిడి తిరుపతి రెడ్డి వ్యవసాయ మార్కెట్ సెక్రెటరీ మల్లేశం సీఈవో రవీందర్ జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వరరావు సొసైటీ డైరెక్టర్లు రాజయ్య తిరుపతి శ్రీలత బక్కయ్య తిరుపతి రావు రాధిక లింగా రావు రాజశేఖర్ కుమార్ సమ్మయ్య రమాదేవి లతో పాటు జమ్మికుంట అడ్తీదారుల సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వరరావు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రైతులు ధాన్యాన్ని
# దళారులకు విక్రయించ వద్దు



**ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది**

**రూ.500 బోనస్ రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**తిర్మలాయపల్లి లో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం**

**వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రశాంత్**

**కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతురాజు రాములు**

**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబరు 04 :** రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించవద్దని,ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రశాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతురాజు రాములు రైతులకు సూచించారు. వనపర్తి జిల్లా మదనా పురం మండలం తీర్మాలయాపల్లి గ్రామాల్లో దేవరకద్ర ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా పోతురాజు రాములు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు. సన్న ధాన్యానికి ప్రభుత్వం అందించే 500 రూపాయల బోనస్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదే విధంగా రైతుల ధాన్యం దండి కొట్టి రైస్ మిల్లర్ల తో మీలాకత్తై రైతుల నోట్లో మట్టి కొట్టే కార్యక్రమం చేయొద్దని ఐకేపీ నిర్వాహకులను కోరారు. రైతులను మోసం చేస్తే చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి,మార్కెట్ డైరెక్టర్ లు శ్రీనివాసులు సిడిసి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి జిల్లా రైతు నాయకులు శ్రీనివాస్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి జగదీష్,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు శేషన్న సాయన్న శాంతన్న పుల్లన్న గట్టన్న మండలం నాయకులు సత్యశీల రెడ్డి వేమన్న శ్రీధర్ రెడ్డి మహిళా సంఘం సభ్యులు రైతులు హమాలి సంఘం సభ్యులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన శారాజీపేట విద్యార్థులు





**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి నవంబరు 04:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థినిలు దూడల అంజలి ఐల అర్పిత రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి జ్యోతి రాజు ఫిజికల్ డైరెక్టర్ గడసంతల మధుసూదన్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల ఆలేరులో నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా 68వ క్రీడలలో ఎస్జిఎఫ్ కబడ్డీ అండర్-14 విభాగంలో ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు తెలిపారు. తుర్కపల్లి మండలం మాదాపూర్ లో ఈ నెల 7 8 9 తేదీలలోజరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు. విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయులు సంజీవరెడ్డి రాజేశ్వరరావు నర్సిరోద్దీన్ కాంతారావు శ్రీనివాస్ కృపాకర్ రామ్ చందర్ సంగీత దయాకర్ తదితరులు అభినందించారు.

## జనని ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు





**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి నవంబరు 04:** జనని స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వ్యాస రచన పోటీ పరీక్షలో ఆలేరు పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభ కనబరిచిన వారికి ఆలేరు మండల విద్యాధికారి ఎర్ర లక్ష్మి చేతుల మీదుగా ప్రతిభ పురస్కార అవార్డులను సోమవారం అందజేశారు. జేఎంజె హైస్కూల్ నుండి బుడిది శ్రీ వర్షిణి మొదటి బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి మంగళపల్లి అఖిల ద్వితీయ బహుమతి ఏకశిల హైస్కూల్ నుండి ఎం మేఘన తృతీయ బహుమతిని సాధించగా శ్రీ రామకృష్ణ విద్యాలయం నుండి ఎం బాల శ్రీదేవి ఎవరెస్టు హై స్కూల్ నుండి బి అక్షర ప్రత్యేక బహుమతులను గెలుపొందారు. జనని స్వచ్ఛంద సేవా సమితి అధ్యక్షులు పేరపు ఆనంద్ ఫౌండర్ చైర్మన్ మైదం భాస్కర్ కన్వీనర్ కె కమలాకర్ సంస్థ సభ్యులు జూకంటి సిద్దులు మద్దూరి శ్రీకాంత్ జూకంటి సంపత్ ఆలేటి శ్రీకాంత్ కార్యక్రమ నిర్వాహకులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో మైండ్ ట్రీ చైర్మన్ విద్యా విషయ నిపుణులు గంగదారి శ్రావణ్ కుమార్ వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు ఇక్కిరి సిద్దేశ్వర్ మైలబోయిన పావని ఉప్పలి రాజు తదితరులు పాల్గొన్నారు.

## పశుగణ అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో
# ఉచిత గర్భ కోశ వ్యాధుల చికిత్స శిబిరం

**అడ్డ గూడూరు పశు వైద్యాధికారి అనిల్ రెడ్డి**





**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు నవంబర్ 04:** అడ్డ గూడూరు మండల పరిధిలోని కోటమర్తి లక్ష్మీదేవి కాల్వ గ్రామాలలో గోపాల మిత్ర సెంటర్ లోని జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సహకారంతో ఉచిత గర్భ కోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దీర్ఘకాలికంగా గర్భం దాల్చని పశువులను గుర్తించి తగిన చికిత్స చేశారు ఎదలో ఉన్న వాటికి కృత్రిమ గర్భధారణ చేశారు. చూడి పరీక్షలు దూడలకు నట్టల నివారణ మందులు గాలి కుంటు నివారణ టీకాలు వేశారు రైతులకు కృత్రిమ గర్భధారణ మేలు జాతి పాడి పశువుల పై అవగాహన కల్పించి విటమిన్ ఇంజెక్షన్ లు ఇవ్వడం జరిగింది పాల దిగుబడిని పెంచే ఖనిజ లవణ మిశ్రమాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడ్డ గూడూరు పశు వైద్యాధికారి అనిల్ రెడ్డి విఎల్ వో శ్రీరాములు వి ఏ ఈశ్వరయ్య గోపాల మిత్ర సూపర్వైజర్ మర్రి మహేష్ గోపాల మిత్రులు బండి కొమురయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల పెండింగ్ బిల్లుల ధర్నా కార్యక్రమానికి ముందే మాజీ సర్పంచుల అరెస్టులు



**షణ్ముఖ వెలుగు రూరల్ ప్రతినిధి నవంబరు 04:** గడిచిన ఐదు సంవత్సరాల నుండి గ్రామాల అభివృద్ధికి వివిధ పథకాల కోసం ఖర్చు చేసిన పెండింగ్ బిల్లులు ఇప్పటికీ రావడంలేదని పెండింగ్ బిల్లులను త్వరగా చెల్లించాలని హైదరాబాదులో తలపెట్టిన ధర్నాను దృష్టిలో పెట్టుకొని కోరుట్ల మండలం లోని తాజా మాజీ సర్పంచుల అందరిని ముందస్తు అరెస్టు చేశారు. సర్పంచులు తమ ఆవేదనను వ్యక్తం చేసి తమకు రావలసిన పెండింగ్ బిల్లులను త్వరగా ఇప్పించాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అన్ని గ్రామ పంచాయతీల్లో పేరుకు పోయిన పెండింగ్ బిల్లులను సత్వరమే విడుదల చేయాలని కోరారు టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు దరిశెట్టి రాజేష్ మాజీ సర్పంచులు వన తడుపుల అంజయ్య, పిడుగు సందయ్య, కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి చెప్పాల నరసయ్య దుంపల రాజ నర్సయ్య నూతి పెల్లి ముత్తయ్య లను కోరుట్ల ఎస్సై ఎస్ శ్రీకాంత్ అదుపులోకి తీసుకొని సొంత పూచీకత్తు తీసుకొని వదిలి పెట్టారు

## వాత్సల్య పిల్లల హాస్పిటల్ పై ప్రజావాణి లో కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన గట్టు సాయిరాం




**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి నవంబరు 04 :** లాభార్జనే ధ్యేయంగా పేద ప్రజల రక్తాన్ని జలగలా రక్తం పిలుస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వాత్సల్య పిల్లల హాస్పిటల్ వైద్యుడి పై ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి లో కరీంనగర్ కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు జమ్మికుంట పట్టణంలో వాత్సల్య పిల్లల హాస్పిటల్ లో వారం రోజుల క్రితం జరిగిన సంఘటనను ఇప్పటివరకు కూడా జిల్లా వైద్యాధికారులు పట్టించుకోకుండా ఉన్నారని దీనిని బట్టి చూస్తే వైద్యాధికారులు వాత్సల్య పిల్లల హాస్పిటల్ కు కొమ్ము కాస్తున్నారా,? అని పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని గట్టు సాయిరాం తెలియజేశారు ప్రైవేట్ హాస్పిటల్ పెట్టి నాణ్యత లేని వైద్యాన్ని అందిస్తూ లాభార్జనే ధ్యేయంగా అధిక ఫీజులను తీసుకుంటూ ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తు నన్ను అడిగే వారు లేరని వ్యవహరిస్తున్న వాత్సల్య పిల్లల హాస్పిటల్ పై తక్షణమే జిల్లా అధికారులు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు ఈ విషయం పై కరీంనగర్ జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి తక్షణమే జమ్మికుంట లోని వాత్సల్య పిల్లల హాస్పిటల్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారి కి చెప్పారని గట్టు సాయిరాం అన్నారు

## రైతు ఋణాల పంపిణిని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి





**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 04 :** నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో నూతన సభ్యులకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవి రుణాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో గత పన్నెండు సంవత్సరాల నుండి కొత్త సభ్యులకు రుణాలు మంజూరు చేయలేదన్నారు. ఇప్పుడు పదకొండు వందల మంది రైతులకు రుణాలు ఇవ్వడానికి కావలసిన నిధులు ఇచ్చామని జిల్లా సహకార అధికారి పర్యవేక్షణలో రాజకీయాలకు అతీతంగా ఎలాంటి పైరవీలు లేకుండా ఎకరానికి యాభై వేల రూపాయల చొప్పున లక్ష రూపాయల పరిమితి తో రైతులకు రుణాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని రుణమాఫీ కానీ రైతులకు త్వరలోనే పూర్తి స్థాయిలో మాఫీ చేస్తామని అన్నారు.

**ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే :**

చెన్నారావుపేట పాత సొసైటీ ప్రాంగణంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి తో కలిసి ప్రారంభించారు. రైతులు పండించిన పంటలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమ్ముకోవడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు పంటలను అమ్ముకోవాలన్నారు. రైతులు పంటలను మార్కెట్ కి తెచ్చే సమయంలో పంటలను ఆరబెట్టి తేవడం వల్ల ఎక్కువ ధర వస్తుందన్నారు. పత్తి,వరి పంటలను తేమ లేకుండా తీసుకొనిరావాలని అన్నారు. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొంటుందని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సెంటర్ లలో మాత్రమే రైతులు తమ పంటలను అమ్ముకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ టేక్మాల్ మండల అధ్యక్షులుగా పవన్






హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ టేక్మాల్ మండల అధ్యక్షులుగా పవన్ ను నియమిస్తూ మహా సేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు కొంగర అనిల్ కుమార్ టేక్మాల్ మండలం సాలోజి పల్లి గ్రామానికి చెందిన కొడపాక పవన్ ను మెదక్ పట్టణం శాలువాతో సన్మానిస్తూ నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో మండల అధ్యక్షునిగా బాధ్యతలు అప్పగించినందుకు జాతీయ అధ్యక్షులు కొంగర అనిల్ కుమార్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు మండలంలో ఎక్కడ ఏ సమస్య జరిగిన వెంబడే హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ స్పందిస్తుందని ప్రజల కోసం నిరంతరం పనిచేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు కొంగర అనిల్ కుమార్ ఆల్ ఇండియా రీజినల్ డైరెక్టర్ రాంబాబు అంజలి మెదక్ జిల్లా అధ్యక్షులు నర్సింలు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు తలారి నర్సింలు వివిధ మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# మద్దతు ధరతో ప్రతి గింజను కొంటాం

**రైతులు తక్కువ ధరకు అమ్ముకోవద్దు**
**మదనా పురం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రశాంత్**
**మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి**

**షణ్ముఖ వెలుగు వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబరు 04:** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ప్రతీ గింజను మద్దతు ధర చెల్లించి కొంటామని మదనా పురం మార్కెట్ చైర్మన్ ప్రశాంత్ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి లు అన్నారు. వనపర్తి జిల్లా మదనా పురం మండలం దంతనూరు గ్రామంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ సన్న వడ్ల కు క్వింటాలుకు ఐదు వందల రూపాయల చొప్పున బోనస్ చెల్లిస్తామని అన్నారు.రైతులు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. రైతులకు ఎక్కడ మోసం జరిగినా సహించేది లేదని స్పష్టం చేశారు.

గతంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం వడ్ల కటింగ్ ల పేరిట రైతులను నిలువునా ముంచారని ఆరోపించారు.

కొనుగోలు కేంద్రాల్లో రైతులకు సరిపడా గన్ని బ్యాగులు సిద్ధంగా ఉన్నాయన్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి రైస్ మిల్లులకు వెంటనే రవాణా చేసేలా తాము ఆదేశాలు ఇచ్చామని తెలిపారు.ఇది కాంగ్రెస్ హామీ అని, రైతులు ఎవరూ కూడా తక్కువ ధరకు అమ్ముకోవద్దని తెలిపారు.



ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి(గొల్ల బాబు) మదనా పురం మార్కెట్ యార్డ్ డైరెక్టర్స్ పావని(రాధా),మార్కెట్ డైరెక్టర్ విజయ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డే కృష్ణ, ప్రధాన కార్యదర్శి జగదీష్, మాజీ ఎంపీపీ మహాదేవ్ గౌడ్,మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ,దంతనూరు గ్రామ అధ్యక్షుడు వెంకటన్న రాములు గుడ్డిల రాములు రాజవర్ధన్ రెడ్డి,నాగరాజు గౌడ్ మన్యం సాగర్ అనిల్ రాజేష్ గొల్ల నర్సింహ రామాచారి అరుణ్ చందు మండల కాంగ్రెస్ నాయకులు సత్యశిల రెడ్డి,హనుమాన్ రావు,ఆవుల రాఘవేందర్,రవీందర్ రెడ్డి శ్రీధర్ రెడ్డి,వడ్డే బాలస్వామి దంతనూరు హమాలీ సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**జీడి మల్లేష్ జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షుడు**

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ ప్రతినిధి నవంబరు 04**

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్రంగా మోసం చేసిందని బిజెపి జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ అన్నాడు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జమ్మికుంట పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు అనంతరం జీడి మల్లేష్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతు డిక్లరేషన్ పేరిట కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఎం ఎస్ పి (మినిమం సపోర్ట్ ప్రైస్) ధరకు ఐదు వందల రూపాయలు బోనస్ కలిపి కొంటామని చెప్పి అధికారంలోకి వచ్చాక నేడు సన్న రకం వరి ధాన్యానికి మాత్రమే ఐదు వందల రూపాయల బోనస్ ఇస్తామని దొడ్డు రకం వరి ధాన్యానికి బోనస్ ఇవ్వలేమని చెప్పి రైతులను మోసం చేశారని జీడి మల్లేష్ మండిపడ్డాడు. కాంగ్రెస్ మేనిఫెస్టో లో చెప్పిన విధంగా దొడ్డు రకం వరి ధాన్యానికి కూడా ఐదు వందలు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశాడు.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని వరి కోతలు ప్రారంభమై రైతులు దిక్కుతోచని స్థితిలో తక్కువ ధరకు ప్రైవేటు వ్యాపారులకు వరి ధాన్యం అమ్ముకునే దుస్థితి రాష్ట్రంలో తయారైందని దీనికి కారణం




రాష్ట్ర ప్రభుత్వం సరైన సమయంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడమేనని మల్లేష్ ఆరోపించారు. రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు అన్న దానికి ఇది నిదర్శనమని అన్నారు. వెంటనే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు పండించిన ప్రతి గింజ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక వసతులు కల్పించి గన్ని సంచులు సుతిలీ టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. లేనట్లయితే బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని మల్లేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జీడి మల్లేష్ కోరే రవీందర్ పల్లపు రవి మేక సుధాకర్ రెడ్డి ఇటికాల స్వరూప మోడం రాజు బూరుగుపల్లి రామ్ రాచ పల్లి ప్రశాంత్ ఎ రామస్వామి ముకుందం సుధాకర్ అప్పల రవీందర్ కొండపర్తి ప్రవీణ్ యాంసాని సమ్మయ్య ఎ సృజన శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ప్రజాస్వామిక విప్లవం కై పోరాడుదాం

**-సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా) జిల్లా కార్యదర్శి చిర్ర సూరి**

**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 04 :** భూమి భుక్తి పేద ప్రజల విముక్తి కోసం పోరాడుతూ భారత విప్లవోద్యమం లో ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన విప్లవ వీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించి నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని సాధించుకోవాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా) వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి పిలుపునిచ్చారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నవంబర్ 1 నుండి 9 వరకు భారత విప్లవోద్యమ వీరుల స్మారక వారోత్సవాలను పురస్కరించుకొని సోమవారం నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండల సీతారాంపురం గ్రామంలో డివిజన్ నాయకులు కత్తుల కొమురయ్య ఎర్రజెండ ఎగురవేసి అమర వీరులను స్మరిస్తూ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిర్ర సూరి మాట్లాడుతూ దేశంలో గత 11 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ఆర్థిక సంపదను, ప్రభుత్వ రంగ సంస్థలను స్వదేశీ విదేశీ సామ్రాజ్యవాద పెట్టుబడిదారి కంపెనీలకు కట్టబెడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పాలకులు దేశంలో 78 సంవత్సరాల పార్లమెంటరీ పాలనలో పేదలకు ఉచిత విద్య, వైద్యం, భద్రతతో కూడిన ఉపాధి అవకాశాలు కల్పించడంలో పేదరికం నిరుద్యోగం కుల,మత ఆర్థిక అసమానతలు రూపు మాపడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. దేశంలో ప్రజల సంక్షేమాన్ని ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించకుండా దేశాన్ని మతోన్మాద ఫాసిజం వైపు తీసుకెళు - దేశ లౌకిక వ్యవస్థ విచ్ఛిన్నానికి పాల్పడుతున్నారని తీవ్రంగా ఆక్షేపించారు.



రాష్ట్రంలో 420 హామీలను ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరిస్తూ ప్రజల్ని మోసం చేస్తున్నాడని దుయ్యబట్టారు. పాలకవర్గ పార్టీలన్ని ఒకే టాను గుడ్డలన్న విషయాన్ని మర్చి పోకూడదని, ప్రభుత్వాలు మారినా ప్రజల వెతలు తలరాతలు మాత్రం మారటం లేదని, ప్రజల కోసం ప్రాణాలు ఇచ్చేది కమ్యూనిస్టు విప్లవకారులేనన్న విషయాన్ని ప్రజలు గుర్తించుకోవాలని కోరారు. ప్రజల కోసం ప్రాణాలు ఇచ్చిన విప్లవకారులను స్ఫూర్తిగా తీసుకొని కులం, మతం, దోపిడీ, పీడన, అణచివేత లేని సమ సమాజ స్థాపన కోసం జరిగే నూతన ప్రజాస్వామిక విప్లవ పోరాటాల్లో ప్రజలంతా క్రియాశీలక భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు దార లింగన్న గడి కొప్పుల రవి వీరారెడ్డి సాంబయ్య, మురళి మనోహర చారి జవహర్ లాల్ వెంకన్న రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోడి పందాలు ఆడుతున్న పలువురు అరెస్టు

**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 04:** వరంగల్ జిల్లా నర్సంపేట లోని మాదన్న పేట రోడ్డు లో సోమవారం కోడి పందాలు ఆడుతున్న వ్యక్తులను పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. వారి నుండి 14 వేల నగదుతో పాటు 7 సెల్ ఫోన్లు, ఐదు బైకులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఏడుగురు పై కేసు నమోదు చేసారు. చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. దాడుల్లో ఎస్ ఐ రవికుమార్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



## ముధోల్ మండలానికి నేడు ఎమ్మెల్యే రాక



**షణ్ముఖ వెలుగు ముధోల్ ప్రతినిధి నవంబరు 04:** ముధోల్ మండలంలోని పలు గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికి ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ వస్తున్నట్టు బిజెపి ముధోల్ మండల అధ్యక్షుడు కోరి పోతన్న తెలిపారు.

ఈ సందర్భంగా కోరి పోతన్న మాట్లాడుతూ మండలంలోని చించాల వెంకటాపూర్ ముధోల్ విట్టోలి బోరేగాం వద్దాల చింతకుంట కారేగాం గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికి పర్యటిస్తున్నారన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలి





మండల విద్యాధికారి రమణ రెడ్డి

**షణ్ముఖ వెలుగు ముధోల్ ప్రతినిధి నవంబరు 04:** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలని మండల విద్యాధికారి రమణా రెడ్డి అన్నారు. సోమవారం మండల విద్యా వనరుల కేంద్రంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యు-డైస్, అపార్ లలో విద్యార్థుల వివరాలను నమోదు చేయాలన్నారు. ఎఫ్. ఎల్.ఎన్, ఎల్.ఐ. పి ద్వారా విద్యార్థుల అభ్యాసన ప్రక్రియలను వెలికితీసి పిల్లలు విద్య పట్ల ఆకర్షితులయ్యే విధంగా భోధించాలన్నారు. డిసెంబర్ 4 న కేంద్రప్రభుత్వం నిర్వహించే ఎన్. ఏ.ఏ.ఎస్ పరీక్షకు 3,6,9 తరగతుల విద్యార్థులను సన్నదం చేయాలన్నారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నరసింహచారి అమీర్ ఖుస్రో మొహినోద్దీన్ మండల పరిధిలోని ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈవిఎం గోదాం ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**షణ్ముఖ వెలుగు నిర్మల్ ప్రతినిధి నవంబరు 04 :**నిర్మల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం సమీపంలోని ఈవీఎం ల గోదాంను సోమవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈవీఎం గోదాం వద్ద భద్రత సిబ్బంది నిరంతరం గస్తీ నిర్వహించాలన్నారు. గోదాం నిర్వహణ తదితర అంశాలపై అధికారులకు పలు కీలక సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్ భద్రతా సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాణాసంచా నిషేధాన్ని ఎందుకు అమలు చేయలేదు?

ఢిల్లీలో వాయు కాలుష్యం పెరగడంపై ఢిల్లీ సర్కారుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పత్రికల్లో వస్తున్న వార్తలను చూస్తే.. ఢిల్లీలో బాణాసంచా నిషేధం అమలు కాలేదని అనిపిస్తోందని పేర్కొంది. ఇందుకు సంబంధించి సమాధానం చెప్పాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. బాణాసంచా నిషేధంపై ఢిల్లీ ప్రభుత్వం కీలక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. దీపావళి నుంచి ఢిల్లీ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరిగింది. దాంతో జనం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. శ్వాసకోశ సమస్యలు, కళ్లు ఎర్రబారడం, చికాకు తదితర సమస్యలతో బాధపడుతున్నారు. ప్రస్తుతం నగరంలోని చాలా ప్రాంతంలో గాలి నాణ్యత సూచి 400 మార్క్‌ని దాటింది. పెరుగుతున్న కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకొని డిసెంబర్ 2, 2016న ఎంసీ మెహతా వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పును ఇచ్చింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఢిల్లీలో గ్రాప్ పాలసీని అమలులోకి తీసుకువచ్చారు. చలికాలంలో వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు ఇందులో పలు నిబంధనలు ఉన్నాయి. ఇందులో బాణాసంచాపై నిషేధం సైతం ఉన్నది. వాయు కాలుష్యంపై ఢిల్లీ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు సోమవారం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. బాణాసంచా నిషేధాన్ని ఎందుకు అమలు చేయడం లేదని సుప్రీంకోర్టు ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. నిషేధం ఉంటే పటాకులు ఎలా పేల్చారు? వీలైనంత త్వరగా సమాధానం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయండి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**షణ్ముఖ వెలుగు నిర్మల్ ప్రతినిధి నవంబర్ 04:** ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని తన చాంబర్లో ధాన్యం కొనుగోళ్లపై సంబంధిత అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని వెంటవెంటనే లారీలలో లోడ్ చేయించి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయి సిబ్బంది మొదలుకుని అధికారుల వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. నాణ్యతా ప్రమాణాలకు లోబడి ధాన్యం తీసుకువచ్చే లా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో సరిపడినన్ని తూకపు, తేమ యంత్రాలు, టార్పలిన్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. టార్పలీన్, ధాన్యపు బస్తాలను కేంద్రాలలో అందుబాటులో ఉంచాలని సూచించారు. తూనికలు కొలతల శాఖ తూకపు యంత్రాలకు స్టాంపింగ్ చేసి సంబంధిత సర్టిఫికెట్లను అందజేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిఎం సివిల్ సప్లయిస్ వేణుగోపాల్, ఏడి మార్కెటింగ్ శ్రీనివాస్, డిఆర్డిఓ విజయలక్ష్మి, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందిస్తాయి: తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి అభినందకుమార్ శావిలి

– ముగిసిన జివిఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో 19వ నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు







**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి నవంబరు 04 :** జివిఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో 19వ నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ ఘనంగా ముగిసింది. జీవీఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో 19వ నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ -2024 పోటీలు నవంబర్ 3వ తేదీన హైదరాబాద్ యూసుఫ్ గూడ లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించినట్లు అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జిఎస్ గోపాల రెడ్డి తెలిపారు.ఈ పోటీలకు దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి దాదాపు 800 మంది క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.పోటీ ప్రారంభానికి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి అభినందకుమార్ శావిలి హైకోర్టు న్యాయమూర్తి లక్ష్మీనారాయణ అలిశెట్టి, రాష్ట్ర జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపిఎస్ ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులను ఆశీర్వదించారు.డాక్టర్ గోపాల రెడ్డి మాట్లాడుతూ కరాటే కేవలం ఒక క్రీడ మాత్రమే కాకుండా, జీవితంలో సాహసాన్ని పెంపొందించే శక్తిని, ధైర్యాన్ని కలిగించే సాధనగా ఉందని అన్నారు. పోటీల ద్వారా ప్రతి క్రీడాకారుడు ఆత్మవిశ్వాసాన్ని పెంచుకుంటారని,క్రమశిక్షణ జీవితంలో వారికి విజయాలను అందిస్తాయని తెలిపారు. పోటీల నిర్వహణ ద్వారా క్రీడాకారులు తమ ప్రతిభను ప్రపంచానికి చాటగలిగే అవకాశాన్ని ఈ అకాడమీ కల్పించిందని ఆయన అన్నారు.

ఈ పోటీలలో వివిధ వయస్సు,శ్రేణులకు సంబంధించిన విభిన్న కేటగిరీల లో పోటీలు నిర్వహించబడ్డాయి.బాలురు, బాలికలు,పురుషులు, మహిళలు అన్ని వర్గాల క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించారు.మార్చ్ పాస్ట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది, దీనిలో పాల్గొన్న క్రీడాకారులు క్రమశిక్షణ,సమన్వయం ఉత్సాహాన్ని ప్రదర్శించి ప్రేక్షకులను అబ్బుర పరిచారు. ప్రదర్శనకు హాజరైన ప్రతి ఒక్కరి మనసులను తాకిన విధంగా,ఈ మార్చ్ పాస్ట్ అద్భుతంగా జరిగింది. ఈ వేడుకలో సాయి చరణ్ హరిని లు తమ గాత్రంతో ప్రేక్షకులను అలరించారు. శ్రీవల్లి వారి కళా భూమి గ్రూప్ అందరినీ ఆకట్టుకునే డాన్స్ ప్రదర్శన ఇచ్చారు.ప్రత్యేక ఆహ్వానితులు తమిళనాడుకు చెందిన ముత్తు దేవరాజ్ కరాటే కటా ప్రదర్శన చేసి తన నైపుణ్యంతో ప్రేక్షకులను ముగ్ధులను చేశారు. ముఖ్య అతిథులు పోటీలు నిర్వహించడం ద్వారా యువతకు స్ఫూర్తినిచ్చే మంచి వేదికను జీవీఆర్ కరాటే అకాడమీ అందించిందని, ఈ పోటీలు క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తెచ్చే అవకాశమని వారు పేర్కొన్నారు.కరాటే క్రీడ శారీరక, మానసిక స్థైర్యాన్ని పెంపొందించడమే కాకుండా, క్రమశిక్షణ,క్రీడా పోటీలు యువతకు సాధనంగా నిలిచే దిశగా వీటిని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. జీవీఆర్ కరాటే అకాడమీ విజయవంతంగా ఈ పోటీలను నిర్వహించినందుకు సంతోషంగా ఉందని క్రీడాకారులు కోచ్‌లు

## గాయపడిన గీత కార్మికుడిని పరామర్శించిన మోకు దెబ్బ నాయకులు



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 04 :** నర్సంపేట పట్టణానికి చెందిన బైరి శ్రీనివాస్ గౌడ్ అనే గీత కార్మికుడు వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా ఇటీవల ప్రమాదవశాత్తు కింద పడి తీవ్ర గాయాల పాలయ్యాడు.
దామెర చెరువు సమీపంలోని తాటి వనంలో బైరి శ్రీనివాస్ గౌడ్ తాటి చెట్టు ఎక్కి దిగుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు కిందపడిపోయాడు తోటి గీత కార్మికులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.కాగా విషయం తెలిసిన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, నర్సంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్ గాయపడిన గీత కార్మికుడు శ్రీనివాస్ గౌడ్ ను పరామర్శించారు ఈ సందర్భంగా రమేష్ గౌడ్, వెంకట్ నారాయణ గౌడ్ లు మాట్లాడుతూ గాయపడిన శ్రీనివాస్ గౌడ్ వివరాలను ఎక్సైజ్, బీసీ కార్పొరేషన్ కు పంపించడం జరుగుతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రే షియా నిధులను వెంటనే విడుదల చేయాలని, కల్లు గీత కార్పొరేషన్ కు వెంటనే చైర్మన్ ను నియమించాలన్నారు. గాయపడిన గీత కార్మికుడు శ్రీనివాస్ గౌడ్ కు ప్రభుత్వం వెంటనే హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం 25 వేల రూపాయలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో నర్సంపేట పట్టణ గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి కుమార్ గౌడ్, కోశాధికారి కోల వెంకటేశ్వర్లు గౌడ్, మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్ రాష్ట్ర నాయకులు శీలం వీరన్న గౌడ్ మద్దెల సాంబయ్య గౌడ్ జిల్లా కార్యదర్శి కొండి రాము గౌడ్ కక్కెర్ల అశోక్ గౌడ్ మండ రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ వైస్ ఎంపిపి ని పరామర్శించిన మోకుదెబ్బ నాయకులు



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి నవంబరు 04** :వరంగల్ జిల్లా నెక్కొండ మాజీ వైస్ ఎంపిపి,మోకుదెబ్బ రాష్ట్ర నాయకులు దొనికెల సారంగపాణి గౌడ్ మాతృ మూర్తి కీశే. సతెమ్మ దశ దిన కార్యక్రమం చంద్రుగొండ గ్రామం లో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ కీశే. సత్తెమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. అనంతరం ఆమె కుమారుడైన మాజీ వైస్ ఎంపిపి సారంగపాణి గౌడ్ ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా సలహాదారులు మాచర్ల ఐలుమల్లు గౌడ్ జిల్లా కార్యదర్శి కొండి రాము గౌడ్ నెక్కొండ మండలం మోకు దెబ్బ అధ్యక్షులు మాజీ సర్పంచ్ లింగాల వెంకట్ గౌడ్ గౌడ పరపతి సంఘం డివిజన్ అధ్యక్షులు గండి లింగయ్య గౌడ్ గంధం చంద్ర మౌళి గౌడ్ లింగాల అనిల్ గౌడ్ దొమ్మాటి పురుషోత్తం గౌడ్, ముత్యాల కుమార్ గౌడ్ కక్కెర్ల ఐలయ్య గౌడ్ కారింగుల సురేష్ గౌడ్ అంబాల రాంగోపాల్ గౌడ్ పులి ప్రసాద్ గౌడ్ వెంకటేశ్వర్లు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంచిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎన్ ఎస్ యూ ఐ



**షణ్ముఖ వెలుగు బాసర ప్రతినిధి నవంబర్ 4 :** నిర్మల్ జిల్లా బాసర మండలంలో ఎన్ ఎస్ యూ ఐ ఆధ్వర్యంలో బీసీ ఎస్సీ హాస్టల్ విద్యార్థులు కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు 3 నుంచి 7వ తరగతి విద్యార్థులకు రూ.62 ల నుంచి 150కు పెంపు 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రూ.62 నుంచి రూ.200కు పెంచి నందుకు విద్యార్థుల ఆనందంతో అభిషేకించారు అదే విధంగా ఎన్ ఎస్ యూ ఐ బాసర మండల అధ్యక్షుడు సుద్దుల గంగా ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యంగా విద్యా వైద్యం ముందుండి ప్రతి విద్యార్థి మంచి స్థాయిలోకి వెళ్లాలని ఇంకా ప్రతి విద్యార్థికి మంచి పౌష్టికాహారం అన్ని విధాలుగా ముందుంటామని విద్యార్థులకు ప్రభుత్వం తెలియజేశారు ఈ కార్యక్రమంలో బాసర మండల అధ్యక్షుడు సుద్దుల గంగా ప్రసాద్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## జోనల్ స్థాయి కబడ్డీ పోటీకి ముధోల్ విద్యార్థి ఎంపిక



**షణ్ముఖ వెలుగు ముధోల్ ప్రతినిధి నవంబరు 04:** నిర్మల్ జిల్లా ఎస్.జి.ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక డిగ్రీ కాలేజ్ లో అండర్ 17 బాలుర కబడ్డీ పోటీలు నిర్మల్ లో నిర్వహించారు అండర్ 17 బాలుర కబడ్డీ జిల్లా ఎంపికలో ముధోల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వినయ్ అనే విద్యార్థి జోనల్ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ముధోల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమీర్ ఖుస్రో ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్ తెలిపారు. జోనల్ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి వినయ్ ను పలువురు అభినందించారు. మంగళవారం జరిగే ఆదిలాబాద్ లో జోనల్ స్థాయి అండర్ 17 సంవత్సరాల కబడ్డీ పోటీలలో పాల్గొంటారన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com